క్లుప్తంగా

వేడుకగా సీతారాముల పెళ్లిరాట



వాడ్రాపల్లిలో సీతారాముల పెళ్లిరాట

మునగపాక : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా పెళ్లిరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 30న జరగనున్న శ్రీరామనవమిని పురస్కరించుకుని వేపచెట్టుకు మహిళలు పూజలు చేసి వేడుకగా రాట మహోత్సవం నిర్వహించారు. వాడ్రాపల్లిలో నిర్వహించిన రాట మహోత్సవ కార్యక్రమంలో పెద్దలు పెతకంశెట్టి రామజోగినాయుడు, మళ్ల వరాహ నరసింగరావు, కొయిలాడ దశావతారం, నూకప్పారావు, శేషు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కోటవురట్ల : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని సర్పంచ్ చవ్వాకుల కుమారి అన్నారు. రామచంద్రపురంలో వైఎస్సార్ ఆసరా పథకం నిధుల విడుదలకు కృతజ్ఞతగా స్థానిక మహిళలు సీఎం జగన్ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలను ఉన్నతంగా చూడాలనే ఆశయంతో రాజకీయంగా కూడా నామినేటెడ్ పదవుల్లో మహిళలకు సమన్యాయం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు చవ్వాకుల చిన్న, మహిళలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషక విలువలు

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలోని అందలాపల్లిలో సోమవారం చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. విజయ వాహిని చారిటబుల్ ట్రస్టు బ్లాక్ కో ఆర్డినేటర్ హారిక మాట్లాడుతూ చిరు ధాన్యాల ద్వారా మెరుగైన పోషక విలువలు లభిస్తాయన్నారు. ఎంపీటీసీ వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు, సర్పంచ్ శివ, అంగన్‌వాడీ టీచర్ హేమ, మౌనిక పాల్గొన్నారు.

వలంటీర్ నియామకానికి ఇంటర్వ్యూ రేపు

కోటవురట్ల : పాములవాకలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీరు నియామకానికి ఈ నెల 29న ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు ఎంపీడీవో చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థి వివరాలు మరుసటి రోజున వెల్లడిస్తామన్నారు. ఈ నెల 31 నుంచి విధుల్లో చేరాల్సి ఉంటుందన్నారు.

స్వయం సహాయక సంఘాల సమావేశం నేడు

మునగపాక : మునగపాక నందీశ్వర తులసీ కళావేదిక ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మండల స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్‌లు అతిథులుగా హాజరవుతారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వార్డు సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

రాంబిల్లి : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని వైస్ ఎంపీపీ కశిరెడ్డి నర్సింగరావు అన్నారు. లాలంకోడూరు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిరుధాన్యాల ప్రాధాన్యతపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. వీసీఎఫ్ టాటా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోషణ సఖి వెంకటలక్ష్మి, కోఆర్డినేటర్ అరుణ, మహిళా పోలీస్ అనిత, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ సభ్యుల నిరసన

కోటవురట్ల: దళిత క్రైస్తవులకు ఎస్సీలుగా రిజర్వేషన్లు కల్పించడాన్ని నిరసిస్తూ విశ్వ హిందూ పరిషత్ సభ్యులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి, డీటీ సోమశేఖర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దుర్గా వాహిని సంయోజక్ సీహెచ్ శోభారాణి మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగాను, హిందూ ధర్మానికి ద్రోహం చేసేదిగా ఉందన్నారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

- మూడో విడత ఆసరా నిధుల పంపిణీలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



పొదుపు సంఘాల మహిళలకు ఆసరా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట : రాష్ట్రంలో పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం అని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం మూడవ విడత నిధుల విడుదల సందర్భంగా మండల పరిషత్ ఆవరణలోని స్త్రీ శక్తి భవన్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని పాయకరావుపేట, నక్కపల్లి, యస్.రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన పొదుపు సంఘాల మహిళలు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పేదల సంక్షేమం కోసం రెండు లక్షల కోట్ల రూపాయల మేర ఖర్చు చేశారని కొనియాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి అమ్మఒడి, రైతు భరోసా, వాహనమిత్ర, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ చదువులకు నగదు మంజూరు వంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దేశంలో మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. సీఎం జగన్ అమలుచేస్తున్న చాలా పథకాలను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఆదర్శంగా తీసుకుని, అమలు చేస్తున్నారని తెలిపారు. అందరికీ విద్య, ఉపాధి, వైద్యం అందించాలన్న సంకల్పంతో ఆయన ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. 3 వేల రోగాలకు ఆరోగ్యశ్రీని వర్తింపజేయడం, నాడు-నేడులో భాగంగా ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల్ని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం, జగనన్న గోరుముద్ద ద్వారా పేద పిల్లలకు మెరుగైన పోషకాహారం అందించడం ఇలా ప్రతీ కార్యక్రమం పేదల అభ్యున్నతికేనని కొనియాడారు. నియోజకవర్గంలో ఇంతవరకు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటింటికీ తాగునీరందించేందుకు చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. నియోజకవర్గంలో అందరికీ గృహ వసతి కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో గల 4 మండలాల్లో ఉన్న 6,578 మహిళా గ్రూపులకు మూడు విడతల్లో వైఎస్సార్ ఆసరా పథకంలో రూ.159.08 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

అనంతరం మూడవ విడత ఆసరా నిధులు రూ.53.6 లక్షల చెక్కును మహిళలకు అందించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 4 మండలాల నుంచి పెద్ద ఎత్తున పొదుపు సంఘాల మహిళలు తరలిరావడంతో ఆనందోత్సవాల నడుమ సభ ప్రాంగణం జై జగన్ జైజై జగన్ నినాదాలతో హోరెత్తింది. జగన్ సంక్షేమ పథకాలపై పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి, జెడ్పీటీసీ లంక సూర్యానారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, వైస్ ఎంపీపీలు పల్లేల స్వామి, ధనిశెట్టి మాధవి, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు మామిడి చంటి మంగతాయారు, గూటూరు శ్రీను, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పాయకరావుపేట సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, ఇందిరా క్రాంతిపథం జిల్లా అధికారి పి.రమణ, డీపీఎం సత్యనారాయణ, ఏపీఎం టి.రాజుబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దతో మరింత పోషణ

మునగపాక : జగనన్న గోరుముద్దలో అధిక పోషకాలున్నాయని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టి.సిరసపల్లి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి కోరారు. మండలంలోని టి.సిరసపల్లి ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకం అమలు తీరును సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుందన్నారు. అలాగే విద్యార్థుల్లో రక్తహీనత లోపం నివారణకు వారంలో మూడు రోజులు రాగిజావ అందించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ కార్యదర్శి దుర్గ, పీఎంసీ చైర్మన్ వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సిరసపల్లిలో జగనన్న గోరుముద్దను పరిశీలిస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి

ప్యానల్‌బోర్డు అపహరణపై ఫిర్యాదు

మునగపాక : మండలంలోని పాటిపల్లిలో ప్యానెల్ బోర్డు అపహరణపై రైతు ఆడారి త్రిమూర్తులు మునగపాక పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. వివరాలు.. పాటిపల్లిలో సర్వే నెం.370/8లో 2.43 ఎకరాల పంట పొలాలు ఉన్నాయి. సంబంధిత భూమికి నీటి సదుపాయం కోసం బోరు తీసి, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. 26వ తేదీ సాయంత్రం 5 గంటల తరువాత చూడగా ప్యానెల్ బోర్డు మాయమైనట్లు రైతు గుర్తించారు. పరిసర ప్రాంతాల్లో వెతికినా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోషకాహారంతో మహిళల ఆరోగ్యం



మాట్లాడుతున్న తిమ్మరాజుపేట ఉప సర్పంచ్ జగన్

మునగపాక : పోషక విలువలతో కూడిన ఆహారం మహిళల ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని తిమ్మరాజుపేట ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ తెలిపారు. మండలంలోని తిమ్మరాజుపేట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్ కాండ్రేగుల సత్యవతి, హెల్పర్ రమణమ్మ, సచివాలయ మహిళా పోలీసు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి పెళ్లిరాట



చినదొడ్డిగల్లులో పెళ్లిరాట వేస్తున్న దృశ్యం

నక్కపల్లి : శ్రీరామమ నవమి వేడుకలకు రామాలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ నెల 30న జరిగే సీతారాముల కల్యాణానికి పెళ్లి రాట వేడుకల్ని సోమవారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. దేవవరం, చినదొడ్డిగల్లు, ఉపమాక తదితర గ్రామాల్లో ఉదయం రామాలయాల వద్ద శాస్త్రోక్తంగా పెళ్లి రాట వేశారు. శ్రీరామ నవమినాడు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆయా గ్రామ కమిటీల ప్రతినిధులు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు చేయరూ..

మునగపాక : పూడిమడక రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని కోరుతూ మునగపాకలో సోమవారం ఆందోళన నిర్వహించారు. సీపీఎం, టీడీపీ, జనసేన నేతలు ఆందోళనలో పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నేత ఎస్.బ్రహ్మాజీ మాట్లాడుతూ పూడిమడక రోడ్డులో గోతులు కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిని అభివృద్ధి చేయాల్సిన అధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపించారు. వారం రోజుల్లోగా మరమ్మతులు చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘ అధ్యక్షుడు ఆడారి మహేష్, టీడీపీ నేతలు దాడి ముసిలినాయుడు, మొల్లేటి సత్యనారాయణ, వెలగా మురళి, దాడి శివ, ఆడారి జగన్నాథరావు, లక్ష్మణరావు, జనసేన నాయకుడు వేగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పూడిమడక రోడ్డుకు మరమ్మతులు చేయాలంటూ ఆందోళన చేస్తున్న నాయకులు

ఆధార్ అప్‌డేట్ సేవల్ని వినియోగించుకోండి



దేవవరం సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో సీతారామరాజు

నక్కపల్లి : ఆధార్ అప్‌డేట్ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సీతారామరాజు కోరారు. సోమవారం ఆయన దేవవరం సచివాలయాన్ని సందర్శించారు. సిటిజన్ చార్టు అమలు, స్పందన దరఖాస్తుల వివరాల్ని తెలుసుకున్నారు. ఈ సర్వీసెస్ ఆదాయాన్ని ప్రభుత్వ ఖాతాలో జమపై ఆరా తీశారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఈకేవైసీపై దృష్టిపెట్టాలన్నారు. అనంతరం సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈవోపీఆర్డీ వెంకటనారాయణ, సర్పంచ్ రాఘవకుమారి పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

ఎస్.రాయవరం : గ్రామ సచివాలయాలతో ప్రభుత్వ సేవలన్నీ ఇంటి వద్దకే చేరుతున్నాయని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొరుప్రోలు గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్వరాజ్య సాధనకు అన్ని సదుపాయాలతో సచివాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థతో చరిత్రలో సీఎం జగన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఇళ్ల నిర్మాణం చేసుకునేందుకు వీలుగా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటీఎస్ పట్టాలు అందించారు. అనంతరం కొరుప్రోలు సచివాలయంలో పనిచేస్తున్న మత్స్యశాఖ సహాయకులు రమణ, డిజిటల్ అసిస్టెంట్ నిర్మలను సత్కరించారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకోవడంతో వారికి ఈ సత్కారం జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఎంపీటీసీ కేసుబోయిన వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు కొరపాటి గోపాలం, మల్లే లోవరాజు, మండల ఇంజినీర్ దుర్గాశంకర్, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులు మాతా గురునాథ్‌రావు, పంచాయితీ కార్యదర్శి రామలక్ష్మి, వీఆర్వో నూకరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



కొరుప్రోలు సచివాలయ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

రోజువారీ ఆశీల వేలం పాట

పాయకరావుపేట : పాయకరావుపేట మేజరు పంచాయితీలో రోజువారీ ఆశీల వేలం పాటలు సోమవారం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి జె.చంద్రశేఖర్ తెలిపారు. గ్రామ సర్పంచ్ గారా ఉషశ్రీ అధ్యక్షతన జరిగిన వేలంలో రోజువారీ మార్కెట్‌కు రూ.6.50 లక్షలు, చేపల మార్కెట్‌కు రూ.73,500, మేకల కబేళాకు రూ.48 వేలు, చెట్ల ఫలసాయం రూ.33,700కు పలికినట్టు తెలిపారు.

104తో గ్రామీణులకు వైద్యం మరింత చేరువ

- 104 వాహనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు కన్నబాబురాజు, బాబూరావు
- రైతులకు రాయితీపై ట్రాక్టర్, పవర్ టిల్లర్ అందజేత



కొరుప్రోలు క్యాంపు కార్యాలయంవద్ద 104 వాహనాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



రైతులకు రాయితీపై అందించిన ట్రాక్టర్, పవర్ టిల్లర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : గ్రామీణ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 104 వాహనాలను విస్తరిస్తున్నట్టు ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. యలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం, రాంబిల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతనంగా మంజూరైన 104 వాహనాలను స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో సైతం 104 వ్యవస్థ ద్వారా సకాలంలో వైద్య సేవలందుతున్నాయంటే సీఎం జగన్ కృషి ఫలితమేనని కొనియాడారు. విలేజ్, అర్బన్ క్లినిక్‌ల ద్వారా ఫ్యామిలీ ఫిజిషియన్ సేవల్ని అందుబాటులోకి తీసుకురావడం దేశానికే ఆదర్శమన్నారు.

రైతులకు రాయితీ ట్రాక్టర్లు

యలమంచిలి మున్సిపాలిటీ పరిధి తెరువుపల్లి ఆర్బీకే కేంద్రంలో బురదమాంబ కస్టమ్ హైరింగ్ సెంటర్(సీహెచ్‌సీ) గ్రూప్ సభ్యులకు ప్రభుత్వం రాయితీపై అందించిన ట్రాక్టర్, పవర్ టిల్లర్‌ను ఎమ్మెల్యే కన్నబాబురాజు సోమవారం అందించారు. రైతులు ఆర్బీకే కేంద్రాల ద్వారా ఒక యూనిట్‌గా ఏర్పడితే వారికి అవసరమైన యంత్ర సామగ్రిని ప్రభుత్వం రాయితీపై అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, మాజీ ఎంపీపీ బొద్దపు యర్రయ్యదొర, సచివాలయ కన్వీనర్ కర్రిశివ, వ్యవసాయాధికారులు ఏడీఏ రవిప్రకాష్, ఏవో ఉమాదేవి, రైతులు తుమ్మపాల శ్రీను, ఏఈవో దేవుడు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించేలా 104 సేవల్ని విస్తరిస్తున్నట్టు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు.

నియోజకవర్గానికి నూతనంగా వచ్చిన మూడు 104 వాహనాలను ఆయన తన క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ప్రారంభించారు. ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలకు వీటిని కేటాయించారు. ఇప్పటికే ఫ్యామిలీ ఫిజిషియన్‌తో గ్రామాల్లో వైద్య సేవలు విస్తరించాయన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీధర్, సర్వసిద్ధి, పాయకరావుపేట, పెనుగొల్లు వైద్యాధికారులు ఎస్ఎస్ శక్తిప్రియ, విద్యాసాగర్, వి.పద్మిని, రాజేశ్వరి, ఆరోగ్య విస్తరణాధికారులు తంటపురెడ్డి నాగేశ్వరరావు, జీవీ రమణ, వైస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు అండదండగా..

- వైఎస్సార్ ఆసరా పంపిణీలో యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు
- మూడో విడతలో 14,556 మందికి రూ.12.27 కోట్లు లబ్ధి



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా మహిళలు, చిత్రంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు ఆర్థిక భరోసానిస్తుందని ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. మూడో విడత ఆసరా నగదు పంపిణీ కార్యక్రమాన్ని యలమంచిలి పట్టణం మున్సిపల్ కార్యాలయం, మండలంలోని పులపర్తి గ్రామంలో ఆయన ప్రారంభించారు. తొలుత యలమంచిలి పట్టణంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను శతశాతం అమలు చేశారని కొనియాడారు. టీడీపీ హయాంలో డ్వాక్రా సంఘాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, 2014లో చంద్రబాబు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాటతప్పారని ఆక్షేపించారు. అందుకే 2019 ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడించారని పేర్కొన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట మేరకు డ్వాక్రా మహిళల రుణమాఫీకి దిగ్విజయంగా మూడో విడత చెల్లింపులు చేశారని కొనియాడారు. దివంగత ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాలను, తానే ప్రవేశపెట్టినట్టు చంద్రబాబు అబద్ధాలాడటం సిగ్గుచేటన్నారు. దివంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి చలువతో డ్వాక్రా మహిళలకు అధిక సంఖ్యలో రుణాలు దక్కాయన్నారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా మహిళల రుణభారాన్ని మాఫీ చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ కావడంతో వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతోందన్నారు. వైఎస్సార్ ఆసరాలో భాగంగా యలమంచిలి పట్టణం, మండలంలో14,556 మంది లబ్ధిదారులకు రూ.12.27 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. యలమంచిలి పట్టణం, మండలంలో మూడు విడతల్లో రూ.36.46కోట్ల రూపాయలు డ్వాక్రా సంఘాలకు అందించినట్టు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కన్నబాబురాజు ఆసరా పథకం నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరావు, యలమంచిలి పట్టణ సచివాలయ కన్వీనర్ కర్రి శివ, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజని, పట్టణ మెప్మా సీఎం పద్మావతి, మాజీ జెడ్పీటీసీ బొద్దపు యర్రయ్యదొర, మండల వైఎస్సార్‌సీపీ నేతలు సేనాపతి రాము, దూది నరసింహమూర్తి, గొర్లె వెంకట్, ఎంపీడీవో ప్రసాదరావు, ఏపీఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

డౌన్ సిండ్రోమ్ పిల్లలకు భరోసా భవిత కేంద్రం

కోటవురట్ల : ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డేను పురస్కరించుకుని స్థానిక భవిత కేంద్రంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈవో పి.అప్పారావు మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ జన్యుపరమైన వ్యాధి అన్నారు. ఈ వ్యాధిగ్రస్తులలో 21 క్రోమోజోములు సాధారణంగా ఉండాల్సిన రెండు పోగులుగా కాకుండా మూడు పోగులుగా ఉంటాయన్నారు. అందుకే దీన్ని ట్రైసోమీ అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. ఈ వ్యాధితో బాధపడే పిల్లల్లో భౌతిక పెరుగుదల లేకపోవడం, బుద్ధిమాంద్యం, చురుకుదనం లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. భవిత కేంద్రాలలో అటువంటి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కె.వెంకటాపురానికి చెందిన ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థిని ఎన్.షర్మిలకు వీల్ చైర్‌ను అందించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు పట్నాయక్, జువ్వాలు, ఎమ్మార్సీ సిబ్బంది రాజేష్, సంతోష్, నాని పాల్గొన్నారు.

సిరసపల్లి స్కూల్‌కు ఫర్నిచర్ వితరణ



పాఠశాలకు సామగ్రిని అందిస్తున్న ఆర్‌హెచ్‌ఐ మేగ్నేషిట ప్రతినిధులు, సర్పంచ్ ధనలక్ష్మి

మునగపాక : విద్యాభివృద్ధికి ఆర్‌హెచ్‌ఐ మేగ్నేషిట సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని టి.సిరసపల్లి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి కొనియాడారు. సోమవారం టి.సిరసపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.6 లక్షల విలువైన 45 బెంచీలు, కంప్యూటర్, ప్రింటర్ తదితర సామాగ్రిని కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్)లో భాగంగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ పేదల విద్యకు సంస్థ అందిస్తున్న సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆర్‌వీఎస్ రాజు, ఎం.నాగేశ్వరరావు, పీఆర్‌కే రాజు, ఎంఈవో వేణుగోపాలరావు, ఎంపీడీవో రవికుమార్, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, హెచ్‌ఎం శ్రీదేవి, పీఎంసీ చైర్మన్ బొడ్డేడ వీరలక్ష్మి, పెద్దలు మద్దాల వీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడిస్తే భవిత

మునగపాక : యువత సన్మార్గంలో నడవడం అలవరచుకోవాలని ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని వాడ్రాపల్లి ఆవ ప్రాంతంలో ఆదివారం రాత్రి మునగపాకకు చెందిన జూనియర్ హైటెక్ సంఘ యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడుమార్గాల్లో వెలుతూ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు, వ్యసనాలకు దూరంగా ఉండడం ద్వారా మంచి జీవితాన్ని పొందవచ్చన్నారు. యువత గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, మునగపాక ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు, జూనియర్ హైటెక్ సభ్యులు విల్లూరి నాయుడు, మోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గవర కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్

జిల్లా స్థాయి గుర్రం పందేల విజేత రామన్నపాలెం

అచ్యుతాపురం(అనకాపల్లి): జిల్లా గుర్రం పందేల్లో రామన్నపాలెం గుర్రానికి మొదటి స్థానం లభించింది. చోడమాంబిక అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా అచ్యుతాపురం మండలంలోని రామన్నపాలెంలో జిల్లా స్థాయి గుర్రం పందాలు నిర్వహించారు. ఈ పోటీల్లో చోడమాంబిక విక్రం(రామన్నపాలెం) గుర్రానికి మొదటి స్థానం, నవీన్ చెర్రీ(దేవరాపల్లి)కు ద్వితీయ స్థానం, సింగపూర్ సత్యనారాయణ(జ్వాల, కొట్యాడ తలారి)కు తృతీయ స్థానం, ధర్మిరెడ్డి అప్పారావు(ఠాగూర్, రామన్నపాలెం)కు నాల్గవ స్థానం, సింగపూర్ సత్యనారాయణ(విరాట్, కొట్యాడ తలారి)కు ఐదవ స్థానం దక్కాయి.



జిల్లా స్థాయి గుర్రం పందేలు నిర్వహిస్తున్న దృశ్యం

'ఫెర్రో కంపెనీలపై విద్యుత్ భారం తగ్గించాలి'

అచ్యుతాపురం(అనకాపల్లి) : ఫెర్రో ఎలాయిస్ కంపెనీలకు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అచ్యుతాపురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ ఫెర్రో ఎలాయిస్ కంపెనీలకు విద్యుత్ చార్జీలు పెంచితే, వాటి మనుగడకు ఇబ్బంది కలిగి, వేలాది మంది కార్మికులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.సోమినాయుడు, రమణమూర్తి, సత్యవతి, వర్మ, నర్సింగరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ వితరణ

పాయకరావుపేట : కేహెచ్ వాడ జెడ్పీ హైస్కూల్లో స్థానిక ఎస్ఐ జోగారావు చేతుల మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్లతో పాటు పరీక్ష సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ క్రమశిక్షణ ప్రాముఖ్యత, పరీక్షల విజయానికి అనుసరించాల్సిన విధానాలను వివరించారు.

పంచాయతీ కార్యదర్శి బదిలీ

మునగపాక : మండలంలోని పల్లపు ఆనందపురం పంచాయతీ కార్యదర్శి సమీహ బదిలీ అయ్యారు. కొంత కాలంగా సర్పంచ్, ఎంపీటీసీలతో ఆమెకు విభేదాలున్నాయి. దీంతో జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి విచారణ కమిటీని వేశారు. విచారణలో భాగంగా కార్యదర్శి సమీహను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఇన్‌చార్జిగా గణపర్తి కార్యదర్శి బుజ్జి బాబును నియమించారు.